క్లుప్తంగా

నేడు వైఎస్సార్ సీపీ సేవాదళ్ విస్తృత స్థాయి సమావేశం

పాలకొల్లు అర్బన్: మండలంలోని యాళ్లవానిగరువు వైఎస్సార్ సీపీ కార్యాలయ ఆవరణలో శనివారం ఉదయం 10 గంటలకు వైఎస్సార్ సీపీ సేవాదళ్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్టీ కార్యాలయ ప్రతినిధులు శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఈ సమావేశానికి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అధ్యక్షత వహిస్తారని పేర్కొన్నారు. పోడూరు, యలమంచిలి, పాలకొల్లు పట్టణం, పాలకొల్లు మండలాలకు చెందిన వైఎస్సార్ సీపీ శ్రేణులు ఈ సమావేశానికి తరలిరావాలని కోరారు.

కేపీ పాలెంలో ఉపాధి పనులు



కేపీ పాలెం నార్త్‌లో పంట బోదె తవ్వుతున్న ఉపాధి కూలీలు

మొగల్తూరు: మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధి పనులు ఊపందుకున్నాయి. మొగల్తూరు, రామన్నపాలెం, శేరేపాలెం, కెపిపాలెం గ్రామాల్లో పంట బోదె తవ్వకం పనులు చేపట్టారు. శుక్రవారం కేపీ పాలెం నార్త్ గ్రామంలో మహిళా కూలీలు పంటబోదె తవ్వకం పనుల్లో పాల్గొన్నారు. గ్రామంలోని శివారు ప్రాంతాలకు పూర్తిస్థాయిలో నీరందించేలా చర్యలు చేపట్టామని ఏపీఎం వెంకటేశ్వరరావు తెలిపారు.

వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుల నియామకం



కోట రత్నరాజు



ఏనుగుపల్లి చంద్రశేఖర్



మంద హరికుమార్



తంద శ్రీను

పాలకొల్లు అర్బన్: నియోజకవర్గంలోని మండలాలకు ఎస్సీ సెల్ అధ్యక్షులను నియమించారు. శుక్రవారం పాలకొల్లు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) విలేకరులకు వివరాలను అందించారు. పాలకొల్లు పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కోట రత్నరాజు, పాలకొల్లు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఏనుగుపల్లి చంద్రశేఖర్, యలమంచిలి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా మంద హరికుమార్, పోడూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా తంద శ్రీనులను నియమించినట్లు వెల్లడించారు. వైఎస్సార్ సీపీ ఉభయ గోదావరి జిల్లాల ఇన్‌చార్జ్, రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ఆదేశాల మేరకు వీరిని నియమించినట్లు గుడాల గోపి తెలిపారు.

చిరంజీవికి పద్మవిభూషణ్ హర్షణీయం



సంబరాలు చేసుకుంటున్న చిరంజీవి అభిమానులు

పాలకొల్లు సెంట్రల్: సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవికి కేంద్ర ప్రభుత్వం దేశంలోనే అత్యున్నత పురస్కారం పద్మ విభూషణ్ పురస్కారాన్ని ఇవ్వడంపై హర్షణీయమని పట్టణంలోని చిరు అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. చిరు ఫాన్స్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ తులా రామలింగేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక గాంధీబొమ్మల సెంటర్ వద్ద చిరు అభిమానులు బాణసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. శిడగం సురేంద్ర, కొమ్ముల దినేష్, ఆచంట శరణ్‌దీప్, వి.గోపి పాల్గొన్నారు.

వాడవాడలా గణతంత్ర వేడుకలు



నరసాపురం: సబ్‌కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న నరసాపురం ఆర్డీఓ ఎంఎ అంబరీష్



పాలకొల్లు అర్బన్: వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న పార్టీ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)



పెనుమంట్ర: మార్టేరులో జాతీయ జెండాను ఎగురవేస్తున్న డాక్టర్ ఎం.భరత్‌లక్ష్మి



పెనుగొండ: ఎస్వీకేపీ కళాశాలలో పతాకావిష్కరణ చేస్తున్న దృశ్యం



పోడూరు: మండలపరిషత్ కార్యాలయం వద్ద గణతంత్ర వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం



నరసాపురం రూరల్: స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్డీఓ ఎంఎ అంబరీష్‌ను సన్మానిస్తున్న యాజమాన్యం



యలమంచిలి: మండల పరిషత్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం



పెనుగొండ: ఆచంటలో గణతంత్ర వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం



పాలకొల్లు సెంట్రల్: మునిసిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న కమిషనర్

నరసాపురం: గణతంత్ర వేడుకలను పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయ జెండాలు ఆవిష్కరించారు. గణతంత్ర స్ఫూర్తికి అనుగుణంగా ఉద్యోగులు పని చేయాలని నరసాపురం ఆర్డీఓ ఎంఏ అంబరీష్ సూచించారు. సబ్‌కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఆయన జాతీయ జెండా ఆవిష్కరించి మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అమలు చేయాల్సిన బాధ్యత ఉద్యోగులపై ఉందని అన్నారు. నరసాపురం డీఎస్పీ కె మనోహరాచారి తన కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కె.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. తహసీల్దార్, సమాచారశాఖ, ఫైర్ ఆఫీస్ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించారు. ప్రభుత్వాసుపత్రిలో జెండా ఆవిష్కరించారు. వైఎస్ కళాశాలలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ, బీజీబీఎస్ మహిళా కళాశాలలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నూలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను నిర్వహించారు.

వీరుల త్యాగాలను గుర్తు చేసుకోవాలి

పాలకొల్లు అర్బన్: భారత దేశ ప్రజలను బానిస సంకెళ్ల నుంచి విముక్తి చేయడానికి ప్రాణత్యాగం చేసిన వీరుల త్యాగాలను ప్రజలంతా గుర్తు చేసుకోవాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో గుడాల గోపి జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు చందక సత్తిబాబు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, పార్టీ మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు, పార్టీ గౌరవాధ్యక్షుడు ఎం.మైకేల్‌రాజు పాల్గొన్నారు. అంజలి మానసిక వికలాంగుల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో గుడాల గోపి, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు పాల్గొన్నారు. పట్టణంలోని హౌసింగ్‌బోర్డులో జరిగిన కార్యక్రమంలో గుడాల గోపి పతాకావిష్కరణ చేశారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రావి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. యాళ్లవానిగరువు సచివాలయం వద్ద జరిగిన వేడుకల్లో రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. వెలివెల గ్రామ సచివాలయ ఆవరణలో నూతనంగా ఇన్‌చార్జ్ సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన కందుల వెంకటేశ్వరరావు శుక్రవారం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

యలమంచిలిలో..

యలమంచిలి: భారత రాజ్యాంగం అమలుతో దేశంలో ఆర్థిక అసమానతలు, కుల వివక్షలకు అతీతంగా దేశ ప్రజలందరికీ సమ హక్కులు లభించాయని తహసీల్దార్ మాతా సునీల్‌కుమార్ చెప్పారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం ఆయన ఎంపీడీఓ చివటం త్రిశూలపాణితో కలిసి జాతీయజెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రావూరి వెంకటరమణ, ఎంఈఓ కనుమూరు రామకృష్ణంరాజు, పంచాయతీ రాజ్ ఏఈ వర్ధనపు శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు. ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ వద్ద ఏఈ దున్న రాజీవ్, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్సై కాకి శివనారాయణ ఆధ్వర్యంలో, అలాగే అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామ కార్యదర్శులు, పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు జాతీయజెండా ఎగురవేశారు.

పోడూరులో..

పోడూరు: స్థానిక మండలపరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం గణతంత్ర వేడుకను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ డి.సుహాసిని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జెడ్పీటీసీ సభ్యులు గుంటూరి పెద్దిరాజు, ఎంపీడీఓ సుహాసిని, వైస్‌ఎంపీపీ ఇందుకూరి సీతారామరాజు, సర్పంచ్ శెట్టిబత్తుల సువర్ణరాజు, పోడూరి సత్యసాయిబాబా, పోతుమూడి రామచంద్రరావు పాల్గొన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్సై డి.రామ్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కవిటంలో పరకాల ట్రస్ట్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుల సందర్భంగా ప్రముఖ వైద్యుడు డాక్టర్ పోడూరి కృష్ణమూర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ట్రస్ట్ భవనం వద్ద, పంచాయతీ కార్యాలయం వద్ద వ్యాధినిరోధక శక్తి పెంచే హోమియోపతి మాత్రలను ఉచితంగా అందజేశారు. సర్పంచ్ చుట్టుగుల్ల పూర్ణిమ, ట్రస్ట్ చైర్మన్ పరకాల సూర్యమోహన్‌రావు పాల్గొన్నారు.

మొగల్తూరులో..

మొగల్తూరు: గణతంత్ర వేడుకలు మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ జి.అనితాకుమారి, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ వి.బాబ్జిరాజు, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై అబ్దుల్ రజాక్, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద డాక్టర్ దినేష్, పంచాయతీ కార్యాలయం, గ్రామ సచివాలయాల వద్ద ఆయా కార్యదర్శులు జాతీయ జెండాను ఎగురవేశారు.

పెనుగొండలో..

పెనుగొండ: వాడవాడలా గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పెనుగొండ ఎస్‌వీకేపీ అండ్ డాక్టర్ కేఎస్ రాజు కళాశాలలో పాలకవర్గ అధ్యక్షుడు పితాని సూర్యనారాయణ పతాకావిష్కరణ చేయగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, అధ్యాపకులకు ప్రశంసా పత్రాలు అందించారు. పెనుగొండ ఎంపీడీవో కార్యాలయం, తహసీల్దారు కార్యాలయం, మండలంలో పంచాయతీ కార్యాలయాల్లోనూ గణతంత్ర వేడుకలను నిర్వహించారు.

ఆచంట మండలంలో

ఆచంటలోని పలు పాఠశాలల వద్ద కోట సరోజినీ వెంకటేశ్వరరావులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కొడమంచిలిలో ఆచంట మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, సొసైటీ అధ్యక్షుడు కాండ్రేగుల సత్యనారాయణలు పతాకావిష్కరణ చేశారు. కోడేరులో మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు సరేళ్ల శ్రీనివాస్‌లు పతాకావిష్కరణ చేశారు.

పెనుమంట్రలో..

పెనుమంట్ర: మండలంలో గణతంత్ర వేడుకలు శుక్రవారం వాడవాడలా ఘనంగా జరిగాయి. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ డీవీఎస్ అశోక్‌వర్మ, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ పద్మజ, పోలీస్‌స్టేషన్ వద్ద ట్రైనీ డీఎస్పీ అరవింద్, మార్టేరు వ్యవసాయ పరిశోధనా స్థానంలో సహసంచాలకులు డాక్టర్ ఎం భరత్‌లక్ష్మి, జాతీయ జెండాను ఎగురవేశారు. పెనుమంట్ర మండల పరిషత్‌కార్యాలయంలో ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి, మార్టేరులోని బాసంతిదేవి బాలికల ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.సాంబశివరావు జాతీయ జెండాను ఎగురవేయగా జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ మెరిట్ విద్యార్థులకు ఉపాధ్యాయిని కోనాల పరమేశ్వరి ఆర్థిక సహాయంతో ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

నరసాపురం మండలంలో..

నరసాపురం: మండలంలోని శుక్రవారం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ కార్యాలయాల వద్ద గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ఎంవీ రమణరావు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఫాజిల్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులు బాధ్యతగా విధులు కార్యక్రమంలో ఎంపీపీ మైలాబత్తుల సోని, ఎంఈవోలు జాన్ ప్రభాకర్, పిల్లి పుష్పరాజ్యం సమక్షంలో జాతీయ నాయకుల ఫొటోకు దండవేసి నివాళులర్పించారు. రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై గురవయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక వ్యవసాయాధికారి కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో వ్యవసాయ శాఖ ఏడీ అనిల్‌కుమారి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. సీతారాంపురం స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో ఆర్డీఓ ఎంఏ అంబరీష్‌ను సత్కరించారు.

పాలకొల్లు పట్టణంలో...

పాలకొల్లు సెంట్రల్: పట్టణ మునిసిపల్ కార్యాలయంలో శుక్రవారం 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మునిసిపల్ కమిషనర్ బీఆర్ఎస్ శేషాద్రి జెండాను ఆవిష్కరించారు. అనంతరం గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ డీఈ రాజ్‌కుమార్, టీపీఓ వీరబ్రహ్మం, టీపీఎస్ త్రినాథరావు, మెప్మా మేనేజర్ రత్నాకర్ పాల్గొన్నారు. నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక గాంధీబొమ్మల సెంటర్ వద్ద మాజీ కౌన్సిలర్ వీరా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, పట్టణ పోలీస్‌స్టేషన్‌లో పట్టణ సీఐ దారావత్తు రాంబాబు ఆధ్వర్యంలో, చాంబర్స్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో కళాశాల చైర్మన్ కేవీఆర్ నరసింహరావు, ఏఎస్ఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ టి.రాజరాజేశ్వరి గణతంత్ర వేడుకలను నిర్వహించారు.

30 నుంచి వైఎస్సార్ ఆసరా సంబరాలు



తూర్పుపాలెంలో ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు



బాధితులకు ఆర్థిక సహాయం అందిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: మహాసంకల్ప యాత్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన హామీ ప్రకారం డ్వాక్రా రుణమాఫీ పూర్తి స్థాయిలో నాలుగు విడతల్లో వారి ఖాతాల్లోనే జమ చేయడం పూర్తి కావడంతో ఆచంట నియోజకవర్గం తూర్పుపాలెంలో మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు వైఎస్సార్ ఆసరా సంబరాలు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఆచంట నియోజకవర్గంలో డాక్వా అక్క చెల్లెమ్మలకు రూ.173 కోట్లు వరకూ వారి ఖాతాల్లో జమ చేశారు. 2019 నాటికి రుణాలు తీసుకున్న 43,050 మంది అర్హులుగా గుర్తించి వారి ఖాతాల్లో జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా చేయడానికి ఈ నెల 30 నుంచి 10 రోజుల పాటు సంబరాలు చేయనున్నారు. ప్రతి రోజు సుమారు 5వేల మంది డ్వాక్రా అక్క చెల్లెమ్మలు సంబరాల్లో హాజరయ్యే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. వీరికి ఆత్మీయ విందు అందించి, వారికి అందిన ఆసరా వివరించనున్నారు. దీంతో పాటు అక్క చెల్లెమ్మలకు చీర పెట్టడానికి మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు నిర్ణయించుకుని ఏర్పాట్లు పూర్తి చేశారు. వీటిని శుక్రవారం పర్యవేక్షించారు. కార్యక్రమంలో పోడూరు జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమూడి రామచంద్రరావు, నాయకులు పెన్మెత్స విశ్వనాథరాజు, గెద్దాడ ఏకలవ్య, పలివెల శ్రీను, ఖండేల్లి బాబూరావు, మేడిచర్ల పండు, గుబ్బల వీరబ్రహ్మం, గండ్రేటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

పెనుగొండ: ఇటీవల కరుగోరుమిల్లి శివారు ముత్యాలవారిపాలెంలో హత్యకు గురైన లూటుకుర్తి మార్తమ్మ(52) కుటుంబానికి ప్రభుత్వం అందించిన రూ.8 లక్షల ఆర్థిక సహాయాన్ని మాజీ మంత్రి , వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అందించారు. శుక్రవారం తూర్పుపాలెంలో జరిగిన కార్యక్రమంలో మార్తమ్మ కుమార్తె పిప్పర పల్లి నిర్మలా జ్యోతికి చెక్‌ను అందించారు. ఆర్థిక సహాయం అందించడానికి కృషి చేసిన మాజీ మంత్రి శ్రీరంగనాథరాజుకు, గ్రామ ఇన్‌చార్జి ముత్యాల నాగేశ్వరరావుకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పెన్మెత్స విశ్వనాథరాజు, చదలవాడ శ్రీనులు పాల్గొన్నారు.

స్థల దాతకు సత్కారం

యలమంచిలి: సొంత బిడ్డలే వృద్ధాప్యంలో తల్లిదండ్రులను వృద్ధాశ్రమంలో చేర్పిస్తున్న నేటి రోజుల్లో లక్షలాది రూపాయల విలువైన భూమిని కొని అమ్మమ్మ, తాతయ్యల పేరిట దానం చేయడం ప్రశంసనీయమని నరసాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. భీమవరం పట్టణానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు, ప్రముఖ ఆక్వా మేత వ్యాపారి గాదిరాజు సుబ్బరాజు (ఎస్‌కెటీసీ సుబ్బరాజు) అమ్మమ్మ, తాతయ్యల ఊరు నారినమెరక. ఆ గ్రామంలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ సెంటర్‌లకు స్థల సమస్య ఏర్పడింది. విషయం తెలుసుకున్న సుబ్బరాజు రూ.36 లక్షలు వెచ్చించి, ఆ మూడు భవనాల నిర్మాణానికి అవసరమైన 18 సెంట్ల భూమిని కొని అమ్మమ్మ, తాతయ్య యిసుకపల్లి వెంకట్రాజు, వెంకాయమ్మల జ్ఞాపకార్థం దానం చేశారు. ఆ స్థలంలో మూడు భవనాలు సర్వాంగ సుందరంగా నిర్మాణం పూర్తి చేసుకున్నాయి. వాటి ప్రారంభోత్సవం సందర్భంగా ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు, వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి), సుబ్బరాజును ఘనంగా సన్మానించారు. ఎంపీపీ రావూరి వెంకటరమణ, సర్పంచ్ వలవల లక్ష్మి పాల్గొన్నారు.